క్లుప్తంగా

బుద్ధునికొండపై పూజలకు హైకోర్టు అనుమతి

– బౌద్ధ ఉపాసకులు పీటీయం శివప్రసాద్

మదనపల్లె రూరల్ : మండలంలోని అంకిశెట్టిపల్లె పంచాయతీ బుద్ధవిహార్‌లోని బుద్ధునికొండపై పూజలు నిర్వహించుకునేందుకు హైకోర్టు అనుమతి ఇచ్చిందని బౌద్ధ ఉపాసకులు పీటీయం.శివప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ...అక్టోబర్ 2న బుద్ధునికొండపై అశోక విజయదశమి, డాక్టర్.బీఆర్.అంబేడ్కర్ ధమ్మ దీక్షాదినం వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. బుద్ధుడి విగ్రహాన్ని ధ్వంసం చేయడంపై కేసు నమోదుచేసి దర్యాప్తులో భాగంగా బుద్ధునికొండపైకి ఎవరూ వెళ్లరాదని పోలీసు, రెవెన్యూ అధికారులు ఆంక్షలు విధించిన నేపథ్యంలో జూలై 2 నుంచి పూజలు పూర్తిగా ఆగిపోయాయన్నారు. స్థానిక పోలీసులు, రెవెన్యూ అధికారులు అనుమతి ఇవ్వకపోవడంతో తాము హైకోర్టును ఆశ్రయించామన్నారు. దీంతో ఈనెల 26వ తేదీన బుద్ధునికొండపై అక్టోబర్ 2న పూజలకు హైకోర్టు అనుమతి ఇస్తూ తీర్పు ఇచ్చిందన్నారు. కొండపైకి రావడానికి ఎవరూ భయపడాల్సిన పని లేదని, ధైర్యంగా వచ్చి పూజల్లో పాల్గొనవచ్చని తెలిపారు. వేడుకల నిర్వహణకు పోలీసు, రెవెన్యూ అధికారులు తగు రీతిన సహకరించాలని శివప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

దసరా శుభాకాంక్షలు



నిసార్‌అహ్మద్

మదనపల్లె రూరల్ : నియోజకవర్గ ప్రజలకు వైఎస్సార్ సీపీ సమన్వయకర్త నిసార్ అహ్మద్ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమి పండుగలను పురస్కరించుకుని నియోజకవర్గ ప్రజలకు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి, దుష్టశక్తులపై దైవశక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగే విజయదశమి అని ఆయన అన్నారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తివంతమైనదైనా, అంతిమ విజయం మంచినే వరిస్తుందని పేర్కొన్నారు. దుర్గమ్మ దీవెనలు, ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని నిసార్‌అహ్మద్ ఆకాంక్షించారు.

ఎస్సీ, ఎస్టీలకు న్యాయం కోసం పోరాటం

కలకడ: ఎస్సీ, ఎస్టీలు, వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయడం కోసం ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ పోరాటాలు చేస్తుందని ఆ సంఘం జిల్లా ఇన్‌చార్జ్ గడికోట వెంకటేష్ అన్నారు. మంగళవారం పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎంఆర్‌పీఎస్, ఎంపీఎస్ నిర్మాణ పనుల్లో భాగంగా ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు, పోరాటపటిమ కలిగిన వారు మండల, గ్రామ కమిటీల్లో పేర్లు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర పర్యటనలో భాగంగా అక్టోబర్ 16తేదీన మందకృష్ణ మాదిగ అన్నమయ్య జిల్లాలో పర్యటిస్తారని తెలిపారు. ఆలోపు గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా కమిటీలను ఎంపిక చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఎస్‌పీ ఇన్‌చార్జ్ ముడివేటి శ్రీనివాసులు, మండలశాఖ అధ్యక్షుడు హరినాధ, జివి రమణ, కటారి గంగాధర, వర్ల రెడ్డెయ్య, వెంకటేశ్వర, వెంకట్రమణ, తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ బుక్‌తో కార్యకర్తలకు భరోసా



మాజీ ఎమ్మెల్యే చింతలను అభినందిస్తున్న జివి కిషోర్, తదితరులు

కలకడ : డిజిటల్ బుక్ ప్రారంభించడంతో రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ సీపీ కార్యకర్తలకు నూతన ఉత్తేజాన్ని, భరోసాను మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చినట్లు అవుతుందని వైఎస్సార్‌సీపీ జిల్లా వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి జివి కిషోర్ అన్నారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే చింతల కలిసి ఏఎంసీ సభ్యులుగా ఎంపికై నందుకు ఆయను శాలువతో సన్మానించి, అభినందించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తలకు డిజిటల్ బుక్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రతికార్యకర్త సెల్‌ఫోన్‌లో వైఎస్ జగన్‌హన్‌రెడ్డి విడుదల చేసిన క్యూఆర్ కోడ్ ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కదిరాయచెర్వు గ్రామానికి చెందిన సుధాకరనాయుడు, రెడ్డిశేఖర్‌యాదవ్, రమణయాదవ్, ఉసిరకాయల అమరనాథ్ ఉన్నారు.

సమష్టి కృషితో ఆర్టీసీకి ఆదాయం

పీలేరురూరల్ : తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సమష్టి కృషితో ఆర్టీసీకి ఆదాయం వచ్చినట్లు డీఎం ఎస్ఎండీ రోషన్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ శని, ఆదివారాల్లో పీలేరు డిపో పరిధిలో 99 బస్సు సర్వీసులు 80 వేల కిలో మీటర్లు తిప్పి రూ. 47.54 లక్షలు ఆదాయం సాధించినట్లు తెలిపారు. ఈపీకే 55, ఓఆర్ 107 సాధించి అదనంగా రూ. 7.50 లక్షలు ఆదాయం సాధించినట్లు చెప్పారు. ఆదాయం రావడానికి కృషి చేసిన ఆర్టీసీ సిబ్బందిని అభినందించారు. ఈ సమావేశంలో బస్టేషన్ మేనేజర్ బాబునాయక్ పాల్గొన్నారు.

దుష్ట సంహారిణి.. మహిషాసురమర్దిని





మదనపల్లె : కోర్టులో గంగమ్మ ఆలయంలో లలితా ససహస్రనామం పఠిస్తున్న మహిళలు, పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్‌తిప్పారెడ్డి, దంపతులు



మహిషాసురమర్దినిగా కన్యకాపరమేశ్వరి









రామసముద్రం: ప్రత్యేక అలంకరణలో చౌడేశ్వరి దేవి, గుర్రంకొండ : దుర్గాదేవి అలంకరణలో రెడ్డెమ్మతల్లి, కలికిరి: దుర్గాదేవిగా ఎల్లమ్మతల్లి , వాల్మీకిపురం: దుర్గాదేవి అలంకరణలో లాభాల గంగమ్మ









పీలేరు : దుర్గాదేవి అలంకరణలో రౌద్రాల అంకాలమ్మ, కేవీపల్లె : దుర్గాదేవి అలంకరణలో చౌడేశ్వరిదేవి, కలకడ: దుర్గాదేవిగా బోయకొండ గంగమ్మ , బి.కొత్తకోట: మహిషాసురమర్దినిగా కాళికాదేవి

మదనపల్లె సిటీ: దుష్ట సంహారిణి... మహిషాసుర మర్ధిని అంటూ అమ్మవారిని భక్తులు వేడుకున్నారు. మదనపల్లె పట్టణంలోని అమ్మవారి ఆలయాలలో దేవిశరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కంచుకుని మంగళవారం ప్రత్యేక అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక వాసవీభవన్‌వీధిలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఉదయం అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. కోర్టురామాచారివీధి, రాఘవేంద్రరావువీధి, గుండ్లూరువీధి, పంచరత్నవీధి, శెట్టివారివీధికి చెందిన మహిళలు సారెను ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. అమ్మవారిశాలలో అమ్మవారిని శ్రీ మహిషాసురమర్ధిని అలంకరణ చేసి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. అమ్మవారి అలంకరణ భక్తులకు ఆకట్టుకుంది. సేలంకు చెందిన కళాకారులు అమ్మవార్లను ప్రత్యేక అలంకరణ చేస్తున్నారు. ప్రియదత్త ఈవెంట్స్ సింహవాహినిపై అమ్మవారి బొమ్మల కొలువు భక్తులకు ఆకట్టుకుంది. చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పి.ఓంప్రకాష్, కార్యదర్శి సతీష్, గిరిధర్, రాజేష్, ప్రవీణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.స్థానిక దేవళంవీధిలోని సోమేశ్వరస్వామి ఆలయంలో శ్రీలలిత త్రిపుర సుందరిదేవిని మహిషాసురమర్ధిని అలంకారంలో భక్తులకు దర్శనం కల్పించారు. అర్చకులు ఫణికుమార్ శర్మ ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. స్థానిక నీరుగట్టువారిపల్లెలోని చౌడేశ్వరి ఆలయంలో ఉదయం అర్చకులు సతీష్‌శర్మ అభిషేకాలు,హోమాలు నిర్వహించారు. వీవర్స్ కాలనీ మహిళలు భక్తులకు పసుపు, కంకుమ,గాజులు అందజేశారు. అలాగే దేవళంవీధిలోని శ్రీ ప్రసన్న వెంకటరమణస్వామి ఆలయంలో నరసింహస్వామి అలంకారంలో దర్శనం కల్పించారు. స్థానిక కోర్టు ఆవరణంలోని కోర్టులో గంగమ్మను కాళికాదేవి అలంకారం చేశారు. స్థానిక సీటీఎం రోడ్డులోని రాజరాజేశ్వరి ఆలయంలో అమ్మవారిని దుర్గాదేవి అలంకారం, బుగ్గకాల్వలోని బాటగంగమ్మ, చిత్తూరురోడ్డులోని శ్రీ కనుమలో గంగమ్మ, సీటీఎంలోని నలవీరగంగమ్మ , క్రాస్‌రోడ్డులోని సప్పలమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అలంకారాలతో భక్తులకు దర్శనం కల్పించారు.

ఘనంగా దసరా వేడుకలు

రామసముద్రం : మండలంలోని పలు ఆలయాల్లో దసరా వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. గుంతయంబాడిలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి, శ్రీ లక్ష్మి జనార్ధన స్వామి, వాలీశ్వర కొండపై పార్వతి దేవి, తిరుమల రెడ్డిపల్లిలోని శ్రీ మారెమ్మ, గుంతలపేటలోని శ్రీ చౌడేశ్వరి అమ్మవారికి, మూగ ఎర్రప్పల్లి లోని శ్రీ పటాలమ్మ, ముదురుగుట్టపై భైరేశ్వర స్వామి ఆలయాల్లో దసరా పూజలు ఘనంగా నిర్వహించారు.

దుర్గాదేవి అలంకారంలో రెడ్డెమ్మతల్లి

గుర్రంకొండ: మండలంలోని చెర్లోపల్లెలో వెలసిన రెడ్డెమ్మతల్లి దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దసరా ఉత్సవాల్లో మంగళవారం రెడ్డెమ్మ తల్లితో పాటు గుర్రంకొండ గ్రామదేవతలైన గంగమ్మ, పోలేరమ్మ, కన్యకా పరమేశ్వరీ అమ్మవార్లు దుర్గాదేవి అలంకారాల్లో భక్తులకు దర్శనమిచ్చారు.

సరస్వతీదేవిగా కామేశ్వరిదేవి

కలికిరి(వాల్మీకిపురం): వాల్మీకిపురం పట్టణ పరిధిలోని శివాలయంలో వెలసిన కామేశ్వరిదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం సరస్వతీదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే పట్టణ పరిధిలోని జగనన్న కాలనిలో వెలసిన లాభాల గంగమ్మను దసరా ఉత్సవాలలో భాగంగా మంగళవారం దుర్గాదేవి రూపంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

దుర్గాదేవిగా ఎల్లమ్మ దర్శనం

కలికిరి: శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం కలికిరి గ్రామదేవత ఎల్లమ్మ తల్లి భక్తులకు దుర్గాదేవిగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి అర్చన, పంచామృతాభిషేకం నిర్వహించారు. పట్టణంలోని పార్వతీసమేత సోమేశ్వరాలయంలో ప్రతిష్టించిన మహిసాసుర మర్ధిని సప్తమాత్రుక దుర్గాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం చండీ హోమము నిర్వహించారు. సాయంత్రం లలిత సహస్రనామ కుంకుమార్చన చేశారు. అలాగే కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారు భక్తులకు మహారాణి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

దుర్గాదేవి అలంకరణలో అమ్మవార్లు

పీలేరు : శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక రౌద్రాల అంకాలమ్మ అమ్మవారు, వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే మంగళవారం స్థానిక మోడల్ కాలనీలోని యల్లమ్మతల్లి ఆలయంలో అమ్మవారికి దుర్గాదేవి అలంకరణ, పూజలు నిర్వహించారు. మూడు ఆలయాల్లో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

దుర్గాదేవి అలంకరణలో చౌడేశ్వరిదేవి

కేవీపల్లె : శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని చీనేపలెల్లో వెలసిన శ్రీ రామలింగ చౌడేశ్వరి అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. దసరా ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి దుర్గాదేవి అలంకరణ చేశారు. అమ్మవారికి దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

దుర్గాదేవిగా శ్రీచౌడేశ్వరిదేవి

కలకడ : మండలంలోని కలకడ, గుడిబండ, కోన, కదిరాయచెర్వు, కె.బాటవారిపల్లె గ్రామాలలో వెలసిన గ్రామదేవత శ్రీచౌడేశ్వరిదేవిని దుర్గాదేవిగా, అలాగే గుడిబండ గ్రామంలో వెలసిన బోయకొండ గంగమ్మను దుర్గాదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొగటవీరక్షత్రియులు ప్రత్యేక అలంకరణ చేసి, ఖడ్గపద్యాలు పలికి, అభిషేకం, పూజలు చేశారు.

అమ్మవారి సేవలో దేశాయ్ తిప్పారెడ్డి

మదనపల్లె సిటీ: దేవీనవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా స్థానిక వాసవీకన్యకా పరమేశ్వరి అమ్మవారి మంగళవారం రాత్రి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి , శైలజదేశాయ్‌లు దర్శించుకున్నారు. అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓంప్రకాష్, గిరిధర్‌లు ఆహ్వానించి అమ్మవారి దర్శనం కల్పించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.

దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు

పెద్దతిప్పసముద్రం: స్థానిక శివాలయం సేవకులు సనగరం పట్టాభిరామయ్య ఆధ్వర్యంలో దుర్గాష్టమి సందర్భంగా మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పుష్పాలతో సుందరంగా అలంకరించి పూజలు నిర్వహించారు.

ప్రతి కార్యకర్తకు అండగా నిలిచేందుకు డిజిటల్ బుక్



వైఎస్సార్‌సీపీ డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న పీఏసీ సభ్యులు చింతల రామచంద్రారెడ్డి

మాజీ ఎమ్మెల్యే చింతల

కలికిరి(వాల్మీకిపురం): ప్రతి వైఎస్సార్‌సీపీ కార్యకర్తకు అండగా నిలిచేందుకే మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి డిజిటల్ బుక్‌ను ఏర్పాటు చేశారని వైఎస్సార్‌సీపీ పీఏసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. వాల్మీకిపురంలోని మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం డిజిటల్ బుక్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో రెడ్ బుక్ పేరిట వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు, వేధింపులు, అరాచకాలు అధికమయ్యాయని, ప్రతిపక్షాన్ని వేధించడమే లక్ష్యంగా కూటమి పాలన సాగుతోందన్నారు. సంక్షేమం, అభివృద్ధిని గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం ప్రజల దృష్టిని మరల్చడానికే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని విమర్శించారు. ఈ క్రమంలో వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆవిష్కరించిన డిజిటల్ బుక్ నాయకులు, కార్యకర్తలకు శ్రీరామరక్షగా నిలుస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం, పాలకుల నుంచి వేధింపులు, అన్యాయాలకు గురైన వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు క్యూఆర్ కోడ్ ద్వారా డిజిటల్ బుక్‌లో తమకు జరిగిన అన్యాయాన్ని నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజావ్యతిరేక విధానాలను నాయకులు, కార్యకర్తలు ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్ళి చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు నీళ్ళ భాస్కర్, ఉర్దూ అకాడమి మాజీ డైరెక్టర్ అబ్దుల్ కలీం, మండల కన్వీనర్ పులిశివకుమార్‌రెడ్డి, కువైట్ ఇబ్రహీం, చంద్ర, విశ్వనాథ్, చలపతి, సురేష్‌కుమార్‌రెడ్డి, ద్వారకనాథరెడ్డి, సతీష్, యూసుఫ్, అమీన్‌పీర్ తదితరులు పాల్గొన్నారు.

అంతిమ విజయం న్యాయానిదే

కలికిరి(వాల్మీకిపురం): అంతిమ విజయం న్యాయానిదేనని ఎంపీ మిథున్ రెడ్డి విషయంలో మరోసారి రుజువైందని వైఎస్సార్‌సీపీ పీఏసీ సభ్యులు, పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. ఎంపీ మిథున్ రెడ్డి జైలు నుంచి విడుదలైన సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ జరగని లిక్కర్ స్కామ్‌ను కూటమి సర్కారు సష్టించి అత్యంత ప్రజాదరణ కలిగిన ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అక్రమంగా అరెస్టు చేసి సుమారు 71 రోజులు నిర్బంధించిందన్నారు. ఎన్ని అక్రమ కేసులు బనాయించినా చివరికి న్యాయమే గెలుస్తుందని, ఎంపీకి బెయిల్ రావడం ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదన్నారు.

మేధోసంపత్తిని పెంపొందించుకోవాలి



మాట్లాడుతున్న డాక్టర్ పరంధామ గౌడ్

మదనపల్లె రూరల్ : విద్యార్థులు మేధోసంపత్తిని పెంపొందించుకోవాలని ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ రిటైర్డ్ గ్రూప్ కెప్టెన్ డాక్టర్.కే.పరంధామ గౌడ్ అన్నారు. పట్టణంలోని ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం పీవీకే ఫౌండేషన్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్. మర్రిపాటి రమేష్ ఆధ్వర్యంలో 2025 విద్యాసంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన కురుబ విద్యార్థులు, ఉద్యోగులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. కార్యక్రమానికి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ జీ.వి.రమణ, వాల్మీకిపురం ఎస్ఐ చంద్రశేఖర్, డాక్టర్.చెన్నకేశవులు, రిటైర్డ్ డిగ్రీ లెక్చరర్ ఆదినారాయణ, డాక్టర్.గంగయ్య, రెడ్డెప్ప, కుమార్, మల్లికార్జున తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రస్తుత పోటీ ప్రపంచంలో కురుబ విద్యార్థులు నాణ్యతా ప్రమాణాలు కలిగిన విద్యను అభ్యసించి ఉన్నతస్థానాలను అధిరోహించాలన్నారు. మంచి స్థాయికి చేరాక, తమను ఆదరించిన సామాజిక వర్గ పిల్లల భవిష్యత్తు కోసం తమవంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. అలాగే సామాజిక స్పృహతో సమాజాభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్య, ఉద్యోగాల్లో ప్రతిభ కనపరిచిన 150 మందికి ప్రతిభా పురస్కారాలను అందించి దుశ్శాలువ, మొమెంటో, పూలమాలతో ఘనంగా సత్కరించారు. పీవీకే ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్.మర్రిపాటి రమేష్ మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విద్యాపరమైన సలహాలను అందిస్తూ, వారి అభివృద్ధికి ఎప్పటిలాగే తమవంతు చేయూతను అందిస్తామన్నారు. కార్యక్రమంలో బాలకర్ణ, సాంబశివ, శివప్రతాప్, కురుబ సంఘ నాయకులు, విద్యార్థులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ మిథున్‌రెడ్డి విడుదలపై సంబరాలు



రామసముద్రంలో ఎంపీ విడుదలపై సంబరాలు చేసుకుంటున్న వైఎస్సార్ సీపీ నాయకులు



బి.కొత్తకోట: కనికలతోపులో వైఎస్సార్ సీపీ నాయకుల సంబరాలు



తంబళ్లపల్లెలో..



కలకడలో..

రామసముద్రం : ఎంపీ మిథున్‌రెడ్డికి బెయిల్ మంజూరుపై మండల కేంద్రంలో మంగళవారం వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. భారీ ఎత్తున టపాకాయల పేల్చి మిఠాయిలు పంచి పెట్టారు. కూటమి ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసినా చివరికి ధర్మమే గెలిచిందన్నారు. అనంతరం స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. కార్యక్రమంలో కన్వీనర్ కేశవరెడ్డి, ఎంపీపీ కుసుమకుమారి, రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి గెవన్న, దొడ్డిపల్లి ఆనంద, రెడ్డి వీరేగౌడు, ఎస్సి సెల్ కన్వీనర్ కృష్ణప్ప, వైస్ ఎంపిపి రమణారెడ్డి, నాయకులు భాస్కర్ గౌడు, జింకల శ్రీనువాసులు, మహబూబ్‌బాషా, సీఆర్. ఈశ్వర్ రెడ్డి, భాస్కర్, జికె. చంద్ర, కిట్ట, రెడ్డి శేఖర్ యాదవ్, శివ, విజయ్, అంబరీష్ తదితరులు పాల్గొన్నారు.

సీటీఎంలో సంబరాలు

మదనపల్లె: సీటీఎంలో సోమవారం రాత్రి మిథున్ రెడ్డి బెయిల్‌పై విడుదల కావడంతో వైఎస్సార్‌సీపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఎంపీపీ రెడ్డెమ్మ, సర్పంచు ఆనందపార్థసారథి, నాయకులు రామ్మోహన్, వీరప్రతాప్, సుదర్శన్‌రెడ్డి, అలీఖాన్, రెడ్డిశేఖర్, జ్యోతికిరణ్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

మిథున్‌రెడ్డికి బెయిల్‌పై సంబరాలు

బి.కొత్తకోట: ఎంపీ మిథున్‌రెడ్డికి బెయిల్ మంజూరు చేయడంపై మండలంలోని వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు సంబరాలు జరిపారు. కనికలతోపులో వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు సాంబశివ, సర్పంచులు పుష్పలత, ప్రమీల, రుక్మిణి, నాగిరెడ్డి, నాయకులు సుబ్బారెడ్డి, సతీష్, కాండ్లమడుగు విజయారెడ్డి, పలువురు ఎంపీటీసీలు, నాయకులు టపాకాయలు కాల్చి స్వీట్లు పంచుకున్నారు.

వైఎస్సార్‌సీపీ శ్రేణుల సంబరాలు

తంబళ్లపల్లె: ఎంపీ మిథున్‌రెడ్డి బెయిల్‌పై సోమవారం విడుదల కావడంతో వైస్సార్‌సీపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. మంగళవారం తంబళ్లపల్లె వైఎస్సార్ సర్కిల్‌లో మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలతో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా నాయకురాలు జ్యోతి, మండల పార్టీ కన్వీనర్ చౌడేశ్వర్, సర్పంచుల సంఘం అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కరీమ్, కిషోర్‌రెడ్డి, కోటిరెడ్డి, శివారెడ్డి, భాస్కర్‌రెడ్డి, నారాయణరెడ్డి, మల్లికార్జున, రమణారెడ్డి, తాళ్ల చంద్రశేఖర్, పూజారి శంకర్‌రెడ్డి, రామమూర్తి పాల్గొన్నారు.

కలకడలో సంబరాలు

కలకడ : ఎంపీ వెంకటమిథున్‌రెడ్డికి ఏసీబీకోర్టు సోమవారం బెయిల్ మంజూరు చేయడంపై మంగళవారం కలకడలో కేక్‌కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం కార్యదర్శి దామోదర్‌రెడ్డి, రాంగోపాల్‌నాయుడు ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు.

మిథున్‌రెడ్డిపై కేసు కుట్రపూరితం

మదనపల్లె: కుట్ర పూరితంగా ఎంపీ మిథున్‌రెడ్డి వేధించాలన్నదే కూటమి ప్రభుత్వ ఉద్దేశ్యంగా తేలిపోయిందని వక్ఫ్‌బోర్డు మాజీ జిల్లా చైర్మన్, వైఎస్సార్‌సీపీ మైనార్టీన విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎస్ఏ.కరీముల్లా, మున్సిపల్ కౌన్సిలర్ షబానా అన్నారు. మంగళవారం వారు మీడియాతో మాట్లాడుతూ సాక్ష్యాలు లేని, ఆయనకు సంబంధంలేని కేసులో అక్రమంగా అరెస్ట్‌చేసి వేధించారన్న విషయం న్యాయపరంగానే బట్టయలైందన్నారు.

అల్లిన కట్టుకథ

ఎంపీ మిథున్‌రెడ్డిపై అక్రమ కేసులో అరెస్ట్ చేసేందుకే కూటమి ప్రభుత్వం కట్టుకథ అల్లి వేధించిందని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ ఇర్ఫాన్ విమర్శించారు.

ఆదాయం పెంచేందుకు కృషి చేయాలి

మదనపల్లె సిటీ: ఆదాయం పెంచేందుకు కండక్టర్లు, డ్రైవర్లు కృషి చేయాలని ఆర్టీసీ-1 డిపో మేనేజర్ మూరే వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం డిపో గ్యారేజీలో గేట్‌మీటింగ్ నిర్వహించారు.జిల్లాలో ఇప్పటి వరకు కెఎంపిఎల్‌లో డిపో మొదటి స్థానంలో ఉందన్నారు. ప్రయాణికులతో స్నేహభావంతో మెలగాలని, ప్రతి స్టేజీలో బస్సును నిలిపి ప్రయాణికులకు ఎక్కించుకోవాలన్నారు. కంట్రోలర్ వాలేనాయక్, ఎంఎఫ్ రవి పాల్గొన్నారు.

వైద్యసేవలకు ఇబ్బందులు లేకుండా చర్యలు

డీఎంహెచ్‌ఓ లక్ష్మీనరసయ్య

మదనపల్లె రూరల్ : పీహెచ్‌సీల్లో వైద్యసేవలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు డీఎంహెచ్‌ఓ లక్ష్మీనరసయ్య అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలోని పీపీ యూనిట్‌ను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...పీహెచ్‌సీల్లోని రెగ్యులర్ వైద్యులు అత్యవసర సేవలకు మాత్రమే హాజరవుతూ, ఓపీ సేవలకు సమ్మె కారణంగా హాజరుకాలేదన్నారు. ఈ పరిస్థితుల్లో జిల్లాలోని 60 పీహెచ్‌సీలకు వచ్చే రోగులు ఇబ్బందులు పడకుండా జిల్లాలోని జిల్లా ఆస్పత్రి, ప్రాంతీయ వైద్యశాలలు, కమ్యూనిటీ వైద్యశాలల నుంచి ఎంపిక చేసిన వైద్యులను డెప్యుటేషన్‌పై పంపుతున్నామన్నారు. పీహెచ్‌సీల్లో ప్రస్తుతం కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేస్తున్న వైద్యులు ఉన్నారని, వారితో పాటు అదనంగా డిప్యుటేషన్ ద్వారా విధులకు పంపుతున్నామన్నారు. జిల్లాలోని ములకలచెరువు మండలం బురకాయలకోట, రాజంపేటకు నూతన పీహెచ్‌సీలు మంజూరయ్యాయని, త్వరలో నిర్మాణపనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. అనంతరం జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ రమేష్‌తో చర్చించి ముగ్గురు వైద్యులను డెప్యుటేషన్‌పై పీహెచ్‌సీలకు వెళ్లేలా నిర్ణయించారు. కార్యక్రమంలో పీపీ యూనిట్ వైద్యాధికారి డాక్టర్. శ్రీధర్, టీబీ యూనిట్ అధికారి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కురవంకలో నీటిసమస్య పరిష్కారానికి చర్యలు

సర్పంచ్ చిప్పిలి చలపతి

మదనపల్లె రూరల్ : మండలంలోని కురవంక పంచాయతీలో నీటిసమస్య తీర్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వైఎస్సార్ సీపీ సర్పంచ్ చిప్పిలి చలపతి తెలిపారు. మంగళవారం కురవంక పంచాయతీలో బోర్ పాయింట్ వద్ద ప్రత్యేక పూజలు చేసి బోరు డ్రిల్లింగ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చలపతి మాట్లాడుతూ...కురవంకలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు లోటులేకుండా అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజాసమస్యల పరిష్కారానికి విశేషకృషి చేస్తున్నామన్నారు. పంచాయతీలో ఇప్పటికే సీసీరోడ్లు, మురుగుకాలువల నిర్మాణం పూర్తిచేశామని, వీధి లైట్లు వేయించామన్నారు. నీటిసమస్యపై తక్షణమే స్పందించి నూతన బోరు డ్రిల్లింగ్‌కు చర్యలు తీసుకున్నామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ మంజుల, వార్డు సభ్యులు నాగరాజు, తులసి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.